ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -341 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 7 నవంబర్ 2025

# విజన్ యూనిట్‌గా సచివాలయాలు

## డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష

**సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు**

**డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు**

**డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి**

**శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి**



అమరావతి**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు,మిగతా 2లో...



# వందేమాతరానికి 150 ఏళ్లు

**ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు**

**నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని**



న్యూఢిల్లీ,**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచిమిగతా 2లో...

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి**



పాట్నా,**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. మిగతా 2లో...

# రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి బట్టబయలు.. లంచాల అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు.. ఏసీబీ కొరడా



2లో.

# ర్యాలీతో చంద్రబాబుకు షాకిద్దాం..

**ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ**

**12న పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు చేపడతాం**

**చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్**



అమరావతి,**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం.మిగతా 2లో...

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా

# సంతకాల సేకరణ

**సేకిరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా**

**జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల**



విజయవాడ**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి** బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. మిగతా 2లో...

# ఏపీ హైకోర్టులో పలు ప్రభుత్వ సంస్థలకు కొత్త స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకం

**ఏపీ హ్యాండీక్రాఫ్ట్ కార్పొరేషన్‌కు బసు నాంచారయ్య నాయుడు**

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరపున జి.సాయి నారాయణరావు**

**ఆర్‌జీయూకేటీకి ఎం.శివకుమార్ నియామకం**

**పద్మావతి మహిళా వర్సిటీకి వల్లభనేని శాంతి శ్రీ**

**వివిధ ఆశ్రమ పాఠశాలల సొసైటీలకు తర్లాడ వినోద్‌కుమార్**



2లో.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది



**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

హైదరాబాద్,**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. మిగతా 2లో...

# ఈగల్ వ్యవస్థతో గంజాయిరహితఎపి

**దాడులతో మారుతున్న పరిస్థితులు**

**డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**

**పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు**

**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**



అమరావతి**నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.మిగతా 2లో...

# ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధీ బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడాలనికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటల్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

# ర్యాలీతో చంద్రబాబుకు షాకిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య్ర పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# ఏపీ హైకోర్టులో పలు ప్రభుత్వ సంస్థలకు కొత్త స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకం

**అమరావతి, నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాల తరఫున వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించింది. ఈ మేరకు పలువురు న్యాయవాదులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై ఆయా సంస్థలకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాలను వీరు పర్యవేక్షించనున్నారు.

నియమితులైన వారి వివరాల్లోకి వెళితే.. ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బసు నాంచారయ్య నాయుడును నియమించారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరఫున జి. సాయి నారాయణరావు, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (%=+ఖఖు%) తరఫున ఎం. శివకుమార్ వాదనలు వినిపించనున్నారు.

అలాగే, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా వల్లభనేని శాంతి శ్రీ నియమితులయ్యారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని ఏపీ గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సొసైటీలతో పాటు ఏపీ ఆశ్రమ పాఠశాలల సొసైటీకి కలిపి న్యాయవాది తర్లాడ వినోద్‌కుమార్‌ను స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి రానున్నాయి.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం

పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# విజన్ యూనిట్‌గా సచివాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే

నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఏపి

(మొదటి పేజీ తరువాయి)

గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు.ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని

జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది.

# రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి బట్టబయలు..

## లంచాల అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు.. ఏసీబీ కొరడా

**రాష్ట్రవ్యాప్తంగా 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ మెరుపుదాడులు**

**అవినీతిపై వరుస ఫిర్యాదులతో రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ**

**భారీగా లెక్కల్లో చూపని నగదు స్వాధీనం.. రిజిస్ట్రేషన్లలో అక్రమాలు గుర్తింపు**

**అమరావతి, నవంబర్ 6 ఆంధ్ర ప్రగతి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) రంగంలోకి దిగింది. రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై బుధవారం ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించింది. విజయనగరం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో చేపట్టిన ఈ ఆకస్మిక సోదాల్లో లెక్కల్లో చూపని భారీ నగదుతో పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అనేక అక్రమాలు, రికార్డుల్లో తేడాలను అధికారులు గుర్తించారు. విశాఖపట్నంలోని పెదగంట్యాడ, మధురవాడ, జగదాంబ సెంటర్‌తో పాటు విజయనగరం జిల్లా భోగాపురం, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ప్రకాశం జిల్లా ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, సత్యసాయి,




అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లోని ప్రధాన కార్యాలయాల్లో ఈ తనిఖీలు జరిగాయి. భోగాపురం, జగదాంబ సెంటర్, ఇబ్రహీంపట్నం, ఒంగోలు, నెల్లూరు, నరసరావుపేట కార్యాలయాల్లో రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు అనధికారిక నగదు లభించిందని ఏసీబీ డీజీ అతుల్ సింగ్ తెలిపారు. ఈ సొమ్మును లంచాలు, అనధికారిక లావాదేవీల రూపంలో సేకరించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

**బట్టబయలైన అక్రమాలు**

ప్రధానంగా 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' విధానంలో ఎక్కువ అవకతవకలు జరుగుతున్నట్లు ఏసీబీ గుర్తించింది. కలెక్టర్ అనుమతి లేకుండా నిషేధిత జాబితాలోని భూములను రిజిస్టర్ చేయడం, లంచాలు ఇవ్వని వారి ఆస్తుల డాక్యుమెంట్లను పెండింగ్‌లో పెట్టడం, నాన్-జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల విక్రయాల రిజిస్టర్లలో అవకతవకలను అధికారులు కనుగొన్నారు. పలుచోట్ల ఏసీబీ అధికారులను చూడగానే డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేటు వ్యక్తులు పరారయ్యారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ, అన్నమయ్య జిల్లా రాజంపేటలో డాక్యుమెంట్ రైటర్లు తమ ల్యాప్‌టాప్‌లు, దస్తావేజులను అక్కడే వదిలేసి పరుగులు తీశారు.

**డబ్బులు విసిరేసి, వాష్‌రూమ్‌లో దాచి..**

ఒంగోలు కార్యాలయంలో అయితే ఏసీబీ బృందాలను చూసి కొందరు సిబ్బంది మొదటి అంతస్థు నుంచి కిందకు డబ్బు విసిరేయగా, మరికొందరు వాష్‌రూమ్‌లో దాచిపెట్టారు. అక్కడ సుమారు రూ.48 వేల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నంలో ఓ అధికారి బీరువాలో రూ.74,600, రేణిగుంటలో కార్యాలయ స్వీపర్ వద్ద రూ.6,500 పట్టుబడింది. పలు కార్యాలయాల్లో అనధికారికంగా ప్రైవేటు వ్యక్తులు పనిచేస్తున్నట్లు కూడా గుర్తించారు.ఈ దాడులపై ఏసీబీ డీజీ అతుల్ సింగ్ మాట్లాడుతూ, "సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేపట్టాం. రికార్డుల పరిశీలనలో చాలా తేడాలు గుర్తించాం. పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అవినీతిపై ప్రజలు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న రికార్డులను, నగదును ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# బండిఆత్మకూరు మరియు వెలుగోడు పోలీస్ స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ.

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.




**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు క్రైమ్ నవంబర్ 6:** నేడు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను మరియు ఆత్మకూరు సబ్ డివిజన్ లోని వెలుగోడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు ,లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కోర్టు క్యాలెండర్,స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, పెండింగ్ కేసుల వివరాలు మొదలగు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలు మరియు గ్రామాలలో పరిస్థితుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నాడు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు మరియు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు గ్రామాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేను నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు అడిగి తెలుసుకుని వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 6:**
జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, సంబంధిత స్కెచ్‌లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం-4, బనగానపల్లె-1) మార్చడం జరిగిందని పేర్కొన్నారు.




అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-9, శ్రీశైలం-6, నంద్యాల-13, బనగానపల్లె-1, డోన్-7 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-13, శ్రీశైలం-8, నంద్యాల-48, బనగానపల్లె-29, డోన్-5, నందికొట్కూరు-10 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యాక జిల్లాలో మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు.కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలు లేదా కళాశాలల భవనాల్లో ఏర్పాటు చేయకూడదని, రాజకీయ పార్టీ ప్రతినిధులతో అనుబంధం ఉన్న ప్రైవేటు స్థలాలను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పిఆర్‌పి యాక్ట్ 1950, సెక్షన్ 13(బి) ప్రకారం బిఎల్ఓలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓలు సరైన రీతిలో విధులు నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన ఆపరేటర్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రం స్థానిక శాసనసభ్యుని ఇంటి సమీపంలో ఉందని, దానిని మార్పు చేయాలని కోరారు. అలాగే పాండురంగాపురం%-%బాపూజీ నగర్ ప్రాంతంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నందున అక్కడ ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల సమయంలో గర్భిణీ స్త్రీలకు హెూమ్ ఓటింగ్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరఫున ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి బిజెపి తరఫున కసెట్టి చంద్రశేఖర్, సిపిఐ తరపున నరసింహులు, బహుజన సమాజ్ పార్టీ తరఫున కె. శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పరివర్తన లైఫ్ సెంటర్లో అన్నదానం

## చేసిన కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06:**
నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్లో ఉండే అనాధ పిల్లలకు ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున తండ్రి పిచ్చికే ప్రసాద్ 25వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిచిక ప్రసాద్ స్నేహితుడు నాగరాజయ్య విచ్చేసి పరివర్తన లైఫ్ సెంటర్లోని పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకుడు



అబ్రహం మాట్లాడుతూ ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున తండ్రి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఇక్కడ ఉండే అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని, గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వారి తండ్రి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేస్తుంటారన్నారు. ఇక్కడ ఉండే పిల్లలకు ఏ అవసరం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తున్న నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్త మిత్రుడు నాగరాజయ్య, ప్రసాద్ ( బల్లి ),గుల్లి, లోహిత్ రెడ్డి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారి సమాజ విముక్తికై కార్మికులలో చైతన్యం కల్పించాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేషన్ ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేస్తూ ఉందని కార్మిక వర్గం చైతన్యమై పెట్టుబడిదారీ సమాజానికి ముగింపు పలకాలని కార్మిక రాజ్య స్థాపనకై ప్రతి ఒక్క కృషి చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిఐటియు పట్టణ మహాసభ సిఐటి అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత న జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, సిఐటియు సీనియర్ నాయకులు శ్రీనివాసమూర్తి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు నరసింహులు సునీత, సుజాత, శివమ్మ లతోపాటు హమాలీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు వందమందికి పైగా పాల్గొనడం జరిగింది. ముందుగా పట్టణ మహాసభ ప్రారంభానికి ముందుగా సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు, ఉపాధ్యక్షులు తోట మద్దులు ఎగరవేయడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు సివిల్ కోడ్ లుగా చేసి కార్మికులను నయా బానిసలుగా చేయాలని పరిశ్రమల లో యాజమాన్యాలు చెప్పింది వినాలి ఇచ్చిందే తీసుకోవాలి సమ్మె చేసే హక్కు అడిగి హక్కు లేకుండా చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలైలో జరిగిన సమ్మెలో 30 కోట్ల మంది కార్మికుల పాల్గొని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక పంపడం జరిగిందని కార్మికుల జోలికి వస్తే సహించేది లేదన్న సంకేతాన్ని హెచ్చరికను కార్మిక లు సమ్మె రూపంలో తెలియజేసినారని ప్రభుత్వం కార్మికుల కు సంబంధించిన వ్యతిరేక విధానాలను అవలంబించాలంటే భయపడే పరిస్థితిలో ఉందని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కన్నా వేగంగా చేసి ప్రజలకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందించాల్సిన సేవను దూరం చేయడం జరుగుతుందని అక్కడ పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఇప్పటికే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని స్కీం వర్కర్లకు కనీస వేతనం 22 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం సమస్యలను పరిష్కారానికి చూపడం లేదని అన్నారు ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 13:15 పని విధానాన్ని అమలుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా పని చేయించుకుని వాళ్లను జీవితాలతో చెలగాటమాడేటువంటి విధానాలను అవలంబిస్తుందని ముఖ్యంగా పీఎం మోడీ ప్రభుత్వం ఏది చెప్తే దానికి డు డు బసవన్నలాగా తలుపుతున్న చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధికారం రాకముందుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజల సంక్షేమమే ద్యేయమని పలికిన మాటలు ఏమయ్యాయని అన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న ఏ ఒక్క మహిళకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి ప్రతినెలా 1500 రూపాయలు అందజేస్తామని చెప్పి నా హామీ ఏమైందని అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసేటువంటి కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఏమైందని 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు ఇప్పటికే సూపర్ సెక్స్ అమలు చేశామని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ హామీలు సూపర్ సిక్స్ లోని కదా అని ప్రశ్నించారు ఎవరైనా హామీలు సూపర్ శిక్ష నెరవేరలేదని అడిగితే వారి పైన కేసులు పెట్టండి ప్రశ్నించే వారిపైన దుర్మార్గంగా అణచివేతకు గురి చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వానికి రాబోయే కాలంలో పతనం తప్పదని గతంలో స్కీమర్కర్ల జోలికి వస్తే ఏ మేరకు అధికారానికి ఎన్ని సంవత్సరాలు దూరమయ్యాడో చంద్రబాబుకు బాగా తెలుసునని మళ్లీ స్కీమ్ వర్కర్లను విస్మరించేటువంటి ప్రయత్నం జరుగుతుందని గతాన్ని గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఉంటుందని లేకపోతే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

# 1500 ఎకరాల్లో వరి పంటకు నష్టం.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 06:** మహానంది మండలంలో మెుంథ తుఫాన్లు వరదల కారణంగా 1500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరెడ్డి గురువారం పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంట దెబ్బతినిందని గ్రామాల్లోని స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది ఫీల్డ్ లెవెల్లో పరిశీలించి నివేదికలు అందజేయడం జరిగింది అన్నారు. వీటన్నింటిని ఉన్నత స్థాయి అధికారులకు పంపడం జరిగింది అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సహకారాలు అందజేస్తుందని ఉన్నత స్థాయి అధికారులు కూడా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని అపోహలు వీడాలని వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు.

# నంద్యాల మండలంలో 601 హెక్టార్లలో పంట నష్టం.

## మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06**




నంద్యాల మండలంలో తుఫాను బీభత్సంలో 601 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, మినుము, సోయాబీన్ పంటలు దెబ్బతిన్నాయి మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. ఇటీవల సంభవించిన తుఫాను ప్రభావంతో నంద్యాల మండల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మండలవ్యాప్తంగా మొత్తం 8,500 హెక్టార్లలో సాగు పంటల లో 601 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు.బుధవారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..“నంద్యాల మండలంలో 555 హెక్టార్లలో వరి, 32.3 హెక్టార్లలో మొక్కజొన్న, 7.4 హెక్టార్లలో మినుము, 3.4 హెక్టార్లలో సోయాబీన్ పంటలకు తీవ్ర నష్టం సంభవించింది” అని వివరించారు.ప్రతి గ్రామ సచివాలయంలో పంట నష్టం వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించామని, రైతులు వివరాలు పరిశీలించవచ్చని ప్రసాదరావు తెలిపారు. అలాగే, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తగిన పరిహారం చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06**



వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమయానికి ఏర్పాటు చేసి, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ అధికారులను ఆదేశించారు. గురువారం జేసీ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలపై ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డి ఏ ఓ, డీఎస్ఓ, డిఆర్డిఏ, ఏడీఎం, మార్క్ఫెడ్, లీగల్ మెట్రాలజీ, డిటిసి, డిసిఒ, డీసీఎంఎస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ మాట్లాడుతూ గ్రేడ్-ఏ రకం వరికి క్వింటాల్‌కు రూ.2389/- మరియు కామన్ రకం వరికి రూ.2369/- చెల్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో బరువుమాపు పరికరాలు, తడిమాపు యంత్రాలు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, రైతులకు ఎం ఎస్ పి కంటే తక్కువ ధర చెల్లింపులు జరగకుండా కఠినంగా పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.



# యువత స్వశక్తితో అద్భుతాలు సాధించాలి.!



- ప్రభుత్వాలపై ఆధారపడకుండా పలువురికి జీవనోపాధి కల్పించాలి.
- యువత ఆలోచనలకు పదునుపెడితే ఏదైనా సాధించవచ్చు.
- కంప్యూటర్ యుగంలో అద్భుతాలు సాధించండి.
- చదువే యువతకు శ్రీరామ రక్ష....ప్రపంచదేశాల్లో రాణిస్తున్న యువత.

**టీడీపీయువనాయకులు,వ్యాపారవేత్త,ఫైర్ బ్రాండ్ కత్తి శ్రావణి**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06:**
పపంచదేశాల్లో యువత రాణించడం శుభసూచకం...యువత మేధాశక్తితో విజయాలు సాధిస్తున్నారు.పుట్టిన గడ్డకు,జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ,దేశానికి మంచిపేరు తీసుకొని రావడంలో యువత పాత్ర కీలకంగా మారింది.చదువే యువతకు పునాదిగా మారిపోయింది.యువత స్వశక్తితో విజయాలు సాధిస్తున్నారు.యువత ఆలోచనలకు పదును పెడితే ఎన్నో విజయాలు సాధించవచ్చని పుట్టినరోజు సందర్భంగా టీడీపీ యువ నాయకురాలు, వ్యాపారవేత్త,ఫైర్ బ్రాండ్ కత్తి శ్రావణి మాటల్లో యువత స్వశక్తితో అద్భుతాలు సాధించవచ్చని అభిప్రాయాన్ని వెల్లడించారు.సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వశక్తితో ముందుకు అడుగువేస్తే సాధించలేనిది లేదన్నారు.యువత ఆలోచనలకు పదును పెడితే ఎన్నో విజయాలు మీ సొంతం అవుతాయన్నారు.చదువుతో మంచి మేధస్సు పెరగడంతో విజయాలు సాధించి మరెందరికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు.గతంలో యువత దేశానికే పరిమితం అయ్యేవారన్నారు.కంప్యూటర్ యుగంలో ప్రపంచదేశాలు ఔరా అన్న విధంగా కంప్యూటర్ పరిజ్ఞానం తో ప్రపంచంలో యువత మంచిపేరు తెచ్చుకున్నారన్నారు.ఇండియా లో చదివి ప్రస్తుతం అగ్రరాజ్యాల్లో సైతం యువత పెద్ద పెద్ద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.యువతకు చదువు శ్రీరామ రక్షగా మారిందన్నారు.తల్లిదండ్రులు పొలం పనులు,వ్యాపారాల్లో ఉంటూ పిల్లలు కష్టపడకుండా ఉండేందుకు రెక్కల కష్టంతో పిల్లలను చదివించి ప్రయోజకులను చేశారన్నారు.తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా అన్ని రంగాల్లో యువత పాత్ర అమోఘం అన్నారు.కంప్యూటర్ రంగంలో నిష్ణాతులైన యువత విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.ప్రభుత్వాలు సైతం యువతలో దాగిఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఉన్నత చదువులు చదివి కొందరు యువత పొలాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు.లాభదాయకమైన పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.యువతలో పట్టుదల,సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.రైతు కుటుంబాల్లో పుట్టిన ఎందరో ఆణిముత్యాలు సాఫ్ట్వేర్ రంగాల్లో రాణిస్తూ దేశానికి,పుట్టిన గడ్డకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారని అన్నారు.చిన్న వయసులో కొందరు యువత సారవేత్తలుగా ఎన్ని విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.రైతు కుటుంబంలో జన్మించిన కత్తి శ్రావణి సైతం మంచి చదువులు చదివి డేరింగ్ ,డ్యాసింగ్ గా వ్యాపారంలో,రాజకీయంలో చలాకీగా ఉండడానికి ప్రధాన కారణం చదువే.చిన్నతనం నుంచి ఒక గోల్ పెట్టుకొని కష్టాలను ఎదురిస్తూ,మనోధైర్యాన్ని కోల్పోకుండా పట్టిన పట్టు విడిచిపెట్టకుండా అనుకున్నది ఎందుకు సాధించలేము,అధైర్య పడకుండా అనుకున్నది సాధిస్తూ వ్యాపార,రాజకీయ రంగాల్లో తనదైన శైలిలో ముద్రవేసుకున్నారు. సంఘంలో గుర్తింపు,వ్యాపారంలో అనుకున్నది సాధించాలని తలంపుతో అందరితో కలిసిపోతూ,స్నేహితుల సహకారం,సేవచేసే గుణం ఉండడంతో సక్సెస్ సాధించారు.యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చునీ,నిరాశ,నిస్పృహ తోడి సాధించలేని ధైర్యంతో ముందడుగు వేస్తే యువత సాధించలేనిది ఏమి లేదని నిరూపించారు.కత్తి శ్రావణి పుట్టినరోజు సందర్భంగా యువత సాధించలేనిది ఏమీలేదని ,అనుభవపూర్వకంగా జరిగిన సంఘటన ను పంచుకున్నారు. కత్తి శ్రావణి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అల్ ద బెస్ట్ చెప్పాల్సిందే.

---

## నంద్యాల త్యాగరాజ స్వామి దేవస్థానంలో కన్నుల విందుగా జ్వాలాతోరణం..!

**-భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించిన మహిళలు, చిన్నారులు.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06:**
నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ నందు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు కన్నుల విందుగా కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా బుధవారం రాత్రి నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి అమ్మవార్లకు అర్చనలు, అభిషేకములు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు, విజయలక్ష్మి దంపతులు, నాయి బ్రాహ్మణ బంధుమిత్రులు మరియు కాలనీవాసులు, మహిళలు మరియు చిన్నారులు కార్తీకమాస సహస్ర దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించి, విశేషంగా అలంకరించారు.ఆలయ ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు భక్తజనుల మధ్య జ్వాలా తోరణం జ్యోతిని వెలిగించారు. దీంతో భక్తులు శివనామ స్మరణ చేస్తూ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం ప్రధాన శివాలయం నుండి జ్యోతిని వెలిగించుకొని వచ్చి ఆలయం ప్రధాన ద్వారా గోపురం ముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జ్వాలా తోరణం నకు జ్యోతి వెలిగించే కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా వేద మంత్రచరణల మధ్య నిర్వహించారు. జ్వాలాతోరణం భస్మాన్ని బొట్టుగా పెట్టుకుంటే భూత ప్రేత పిశాచాల బాధలు తొలగిపోతాయి. జ్వాలాతోరణం దర్శనం వల్ల పునర్జన్మ ఉండదంటారు పండితులు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ బంధుమిత్రులు, కాలనీ భక్తులు, మహిళలు దేవస్థానం ఆవరణలో సహస్ర దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

## క్యాన్సర్ వ్యాధి పై అవగాహణ అవసరం

**- క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలి.సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 06:** క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం మరియు నయం చేయడం పై ప్రజల్లో అవగాహణ అవసరమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు.క్యాన్సర్ వ్యాధి జీవ కణాల అసాధారణ పెరుగుదల వల్ల కలిగే ఒక ప్రాణాంతకమైన వ్యాధి. సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడతాయి. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణసమూహాలను 'కణతి' (టూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన కణతిలు క్యాన్సర్ కు దారి తీస్తాయి. క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించక పోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేయవచ్చని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

**క్యాన్సర్ లక్షణాలు:-** మానని పుండు, అసహజమైన రక్తస్రావం,పెరుగుతున్న కంతి, తగ్గని దగ్గు, బొంగురుగొంతు, మలంలో రక్తం, మలవిసర్జనలో మార్పు,తగ్గని అజీర్తి , మింగుటకష్టం, పుట్టుమచ్చలలో మార్పులు మొదలగు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యనిపుణులను సంప్రదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అలాగే కాలుష్యం,రేడియేషన్, పొగాకు,ఆల్కహాల్,ఎక్కువగా ఔషధాలు తీసుకోవడం ,రసాయనాల వల్ల మన శరీరంలో క్యాన్సర్ ఏ భాగానికైనా వచ్చే ప్రమాదం ఉంది. అయినా గర్భాశయం,



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త,డోన్.

రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు, పేగులు, శ్వాసనాళాలు,నోరు మొదలైన భాగాలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చంటున్నారు. అసలు క్యాన్సర్ బారిన పడకుండా ఉంటాలంటే మంచి (ఫ్యామిలి డాక్టర్ ) వైద్యనిపుణుల సంరక్షణ లో ఉంటూ వారి సూచనల మేరకు పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన స్త్రీ లు పరిక్షలు చేయించుకుంటూ ఉండాలి. అలాగే కొన్ని కుటుంబాలలో వంశపారపర్యంగాను, ఎక్కువగా రసాయన పరిశ్రమలలో,గనుల పరిశ్రమలలో, పురుగుమందులు చల్లేవారిలోను,పొగ త్రాగేవారు, పొగాకు, మత్తు,గుట్కాలు వాడేవారిలోను, టాట్యూల వలన ఈవ్యాధి సోకే ప్రమాదం ఉన్నది. కావున అప్రమత్తంగా ఉంటు తగు పరిక్షలు చేయించుకుంటు ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

## చెంచు గూడెంలో దోమ తెరలు పంపిణీ.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 06:**
మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలోని చెంచు గూడెం గిరిజనులకు దోమతెరలను పంపిణీ చేశారు. గురువారం మండల బీసీ సెల్ నాయకులు పాశం శ్రీనివాసులు ఆధ్వర్యంలో 200 దోమతెరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దోమతెలను పంపిణీ చేశామన్నారు.దోమ తెరలను ప్రతి ఒక్కరు వాడుకోవాలన్నారు. దోమతెరలు వాడడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాశం రమణ,ఐ టీడీపీ మండలం నెంబర్ పి శేషు,జి. శ్రీను,కోలా అంజి. గుల్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొనసాగుచున్న స్పెషల్ డ్రైవ్.

## జిల్లా వ్యాప్తంగా వాహనాలపై ముమ్మర తనిఖీలు....రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ నవంబర్ 06:** రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మరియు మోటారు వాహన చట్టాన్ని అమలు చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముమ్మరంగా వాహనం తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై అనగా వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు లేకున్నా, డ్రైవింగ్ లైసెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ ,మైనర్ డ్రైవింగ్, వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకున్నా, త్రిబుల్ రైడింగ్ మొదలగు నిబంధనలు ఉల్లంఘించిన సుమారు 629 మందిపై కేసులు నమోదు చేసి 2,03,290/- రూపాయలను జరిమాన విధించడం జరిగింది.

అనంతరం పోలీసు అధికారులు జరిమానలు విదించడంతో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు మీద ఒక్కరు చేసే తప్పు, పక్కవారికి ప్రాణాపాయం కలిగించొచ్చు. హెల్మెట్ ధరించటం కేవలం చట్టానికి లోబడే కాదు %-% అది మన భద్రత కోసం, మన కుటుంబాల భద్రత కోసం. మితి మీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్స్ %-% ఇవన్నీ ప్రమాదాలకే కాదు, ప్రాణ నష్టం వరకు తీసుకెళ్లే మార్గాలు అని హెచ్చరించారు.

**పోలీసు అదికారుల సూచనలు**

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి శిరో భారం కాదు. రక్షణ కవచం

డ్రైవింగ్ చేసేటపుడు వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి.

సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మైనర్ డ్రైవింగ్ చేయరాదు.

రాంగ్ రూట్స్ లో ప్రయాణించరాదు.

వాహనాలను కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి. త్రిబుల్ రైడింగ్ తప్పు..ప్రమాదకరం. వేగం కన్నా ప్రాణం మిన్న' అన్న సూత్రాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. రోడ్డు దాటే సమయంలో రెండు వైపులా గమనిస్తూ, అప్రమత్తంగా ఉంటూ దాటాలి. మహిళలు బైకుపై ప్రయాణించే సమయంలో చున్నీ లేదా చీర కొంగు వీల్ కు చుట్టుకునే ప్రమాదం ఉంది కనుక తగిన జాగ్రత్త వహించాలి. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలు పాటించేలా అవగాహన పెంపొందించాలి.

జీవితం విలువైనది. ఒక్క క్షణపు నిర్లక్ష్యం, జీవితాంతం బాధను మిగల్చవచ్చు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాములవ్వాలని పోలీసు అదికారులు సూచించారు.

# బాల అకాడమీలో పనిచేసిన ఉపాధ్యాయులకు డీఎస్సీ ఉద్యోగం..

## అభినందనలు తెలిపిన స్కూల్ యాజమాన్యం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 06:** డీఎస్సీ2025 లో గవర్నమెంట్ ఉద్యోగం సాధించిన తమ పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన బాల అకాడమీ పాఠశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం. డీఎస్సీ - 2025 - పరీక్షలో బాల అకాడమీ పాఠశాలలో ప్రిన్సిపల్ గా పనిచేసిన ఎం. రాజ్ కుమార్ కు మరియు సోషల్ ఉపాధ్యాయురాలిగా పని చేసిన టి.రాజ్యలక్ష్మి డీఎస్సీ టీజీటీ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగంను సాధించడం జరిగినది. ఈ సందర్భముగా పాఠశాల డైరెక్టర్ ఎం జీవి రవీంద్రనాథ్, కరస్పాండెంట్ శ్రీ మతి మాధవీ లత మేడమ్ మరియు పాఠశాల అధ్యాపక బృందము అందరు కలిసి రాజ్ కుమార్ ని, రాజ్యలక్ష్మి ని సన్మానించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొనడము జరిగినది.



# బాల కార్మికులకు 11 మంది విద్యార్థులకు విముక్తి





**కర్నూలు ఆంధ్ర ప్రగతి నవంబర్ 06:**
కోనేరు సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి ఆధ్వర్యంలో బాల కార్మికులపై రిస్కు చేయడం జరిగింది

వెంకటేశ్వర్లు కానిస్టేబుల్, సి ఆర్ పి భాష, మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొబిలైజర్ సంజీవయ్య నగర్ నందు చైల్డ్ లేబర్ డ్రైవ్ కండక్ట్ చేయడం జరిగింది పులకుర్తి పొన్నగల్ పోలకల్ వివిధ ప్రాంతాల నుండి పత్తి చేను పనులకు బాలలను తరలిస్తుండగా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు గారు పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇకపై నుంచి ఎవరైనా బాల బాలికలను తీసుకెళ్లినట్లు మా దృష్టికి వచ్చిందా మీపై కఠిన చర్యలు తీసుకుంటాము పిల్లలు బడికి పెద్దలు పనికి అని మన చట్టంలో ఉంది కాబట్టి మన చట్టాన్ని గౌరవించి పిల్లలందరిని స్కూల్ కి పంపించండి అలా పంపించినచో తల్లిదండ్రులకు తల్లికి వందనం అనే పథకంలో తల్లి ఖాతలోకి 15,000 వేయడం జరుగుతుంది కాబట్టి మీరు అందరూ దీనిని దృష్టిలో పెట్టుకొని పిల్లలను స్కూల్ కి పంపించండి నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతుల్లో ఉన్నది రేపటి భవిష్యత్తు కోసం పెద్దలందరూ కష్టపడి పనులు చేసుకుంటూ పిల్లలకు మంచి చదువులు చదివించి వారి భవిష్యత్తు బంగారు బాటగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతిలో ఉన్నది అని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ భాష సి ఆర్ పి మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొగలైజర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో

# ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు.

**ఆంధ్రప్రగతి నంద్యాల నవంబర్ 06:**





నంద్యాల పట్టణంలోని శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో “పేరెంట్స్ డే వేడుకలు ఆనందభరితంగా, ఆప్యాయతతో నిర్వహించబడ్డాయి. కార్యక్రమం చైర్మన్ సుధాకర్, వారి సతీమణి శ్రీమతి రమ్యా రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ హాజరయ్యారు. తరువాత విద్యార్థులు తమ తాతయ్యలు, అమ్మమ్మల పట్ల ప్రేమను వ్యక్తం చేస్తూ అద్భుతమైన స్పీచ్‌లు, స్కిట్లు, డాన్సులు, మైమ్ ప్రదర్శనలు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా తాతయ్యలు, అమ్మమ్మలు తమ మనవళ్లు, మనవరాళ్లతో కలిసి చేసిన ర్యాంపు వాక్ అందరినీ ఆకట్టుకుంది.

పిల్లలు ప్రేమతో తమ తాతయ్యలు, అమ్మమ్మల పాదాలను కడిగి ఆశీర్వాదం పొందిన పాదపూజ ఎంతో హృద్యంగా సాగింది. అలాగే కార్యక్రమంలో తాతయ్యలు అమ్మమ్మల కోసం ప్రత్యేకంగా గేమ్స్ కూడా ఏర్పాటు చేయబడ్డాయి. వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వేదికను నవ్వులతో నింపారు. పిల్లలు తమ తాతయ్యలు అమ్మమ్మలపై ప్రేమతో ప్రసంగించగా, పెద్దవారు కూడా తమ మనవళ్ళపై మమకారం, గర్వం వ్యక్తం చేశారు. చైర్మన్ శ్రీ సుధాకర్ మాట్లాడుతూ. .“తాతయ్యలు అమ్మమ్మలు మన కుటుంబానికి మూలస్తంభాలు. వారి విలువలు, ప్రేమ, అనుభవాలు పిల్లల జీవితానికి పునాది కావాలి” అని అన్నారు. హైలైట్ గా తాతయ్యలు అమ్మమ్మల జంటల డాన్సు అందరినీ ఉత్సాహపరిచింది. వారి ఆప్యాయత, స్నేహం వేదికను ఆనందంతో నింపింది. కార్యక్రమం ముగింపులో, పాఠశాల వారు ప్రతి తాతయ్య, అమ్మమ్మకు వారి మనవళ్లు, మనవరాళ్లతో ఉన్న ఫోటోతో రూపొందించిన హ్యాండ్‌క్రాఫ్ట్ గిఫ్ట్‌లు అందజేశారు అలాగే ప్రేమ సూచకంగా రిటర్న్ గిఫ్ట్‌లు కూడా ఇచ్చారు, ఇది అందరి హృదయాలను తాకింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మొత్తానికి, ఈ రోజు వేడుకలు తరతరాల బంధాన్ని మరింత బలపరిచేలా, ప్రేమ, గౌరవం, ఆనందం నిండిన అనుభూతిని అందించాయి.





# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా



**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**
**48 పరుగుల తేడాతో విజయం**
**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**
**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**
**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**

క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు)లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో



వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ (5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.

# ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

**• సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి**



ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా.. లేదా.. అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

# సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.



అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.

# డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్‌లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్‌ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.

# నలుగురు ఆటగాళ్లను వదులుకోనున్న చెన్నై



ఇండియన్ ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ ప్రారంభానికి ముందు డిసెంబర్‌లో వేలం జరగనుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు తమ విడుదల, రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 15 నాటికి బోర్డుకు సమర్పించాలి. తన కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ ని 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోని వచ్చే సీజన్‌లో ఆడటం దాదాపు ఖాయం. వేలంలో తమ పర్సు విలువను పెంచుకోవడానికి ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చో తెలుసుకోండి. వచ్చే ఏడాది ఐపీఎల్ 19వ సీజన్ జరగనుంది. దీనికి ముందు డిసెంబర్ మధ్యలో (రెండవ లేదా మూడో వారంలో) ఐపీఎల్ వేలం జరగవచ్చు. ఇది భారతదేశం వెలుపల యూఏఈలో నిర్వహించాలని యోచిస్తున్నారు. అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15న తమ రిటైన్, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి చివరి తేదీ. ఇక్కడ మనం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గురించి మాత్రమే మాట్లాడుతున్నాము, ఈ ఫ్రాంచైజీ ఏ 4 మంది ఆటగాళ్లను విడుదల చేయవచ్చు.

# మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!

ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ – అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.




# గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది.

అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరిత డ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ. వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ



నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.

# కేజీఎఫ్ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూత



కన్నడ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కన్నడ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది.హరీశ్ రాయ్ అనేక కన్నడ చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో మెప్పించారు. ముఖ్యంగా 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్ పాత్ర, ఇటీవలే విడుదలైన 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా పాత్ర ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఖాసిం చాచా పాత్రతో ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులయ్యారు.గత మూడేళ్లుగా ఆయన క్యాన్సర్‌తో తీవ్ర పోరాటం చేశారు. తన అనారోగ్యం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. 'కేజీఎఫ్' సినిమాలో తాను గడ్డంతో కనిపించడానికి వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, "క్యాన్సర్ వల్ల నా గొంతు వద్ద వాపు వచ్చింది. ఆ వాపును కప్పిపుచ్చుకోవడానికే గడ్డం పెంచాను. విధిని ఎవరూ తప్పించుకోలేరు కదా" అని ఆయన చెప్పిన మాటలు అందరినీ కదిలించాయి.ఆయన అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పలువురు కన్నడ నటీనటులు ముందుకు వచ్చి సాయం అందించారు. అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాటంలో ఆయన ఓడిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!

చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.



# బచ్చన్ పాపకు నవంబర్ పరీక్షలు



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే.ే నవంబర్ 14న కాంత రిలీజ్ కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆంధ్రా కింగ్ తాలూకాపై మంచి అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాలతో మంచి ఫలితాల్ని అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. వీటిలో ఏ ఒక్క సినిమా హిట్టైనా భాగ్యశ్రీ కెరీర్ కు బూస్టప్ దక్కినట్టే. మరి నవంబర్ నెల అమ్మడికి ఏ మేర కలిసొస్తుందో చూడాలి.

# రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి సెన్సార్ పూర్తి

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధమైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి %U/A% సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. "'ది గర్ల్‌ఫ్రెండ్'కు %U/A% సర్టిఫికెట్ వచ్చింది. తీవ్రమైన డ్రామా, అందరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలు, అద్భుతమైన నటనను రేపు వెండితెరపై చూడండి" అని పేర్కొంది. ఈ చిత్రంలో రష్మికకు జోడీగా దీక్షిత్ శెట్టి నటించారు.




ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తన బాయ్‌ఫ్రెండ్ విక్రమ్ (దీక్షిత్ శెట్టి)తో కొంతకాలం బ్రేక్ తీసుకుందామని భూమి (రష్మిక) చెప్పే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది. విక్రమ్ పాత్రలో అహంకారం, హింసా ప్రవృత్తి, స్వార్థం, అనుమానం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అతనితో టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో చిక్కుకుని, బయటకు రాలేక సతమతమయ్యే అమ్మాయిగా రష్మిక పాత్రను పరిచయం చేశారు. ఈ బంధంపై అనుమానాలు వ్యక్తం చేసే స్నేహితురాలి పాత్రలో అను ఇమ్మాన్యుయేల్ కనిపించారు.